

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





ఆదివారం, జూన్ 7, 2026 పేజీలు :6


### బాల పంచాయతీలతో భవిష్యత్ నాయకుల

# తయారీకి నాంది

### మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి




**మహబూబ్‌నగర్, జూన్ 6 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :** బాలల హక్కులు, భద్రత, సంక్షేమ పరిరక్షణలో బాల పంచాయతీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఇవి సమర్థవంతమైన వేదికలుగా నిలుస్తాయని జిల్లా ఎస్పీ దరావత్ జానకి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక--99 రోజుల కార్యక్రమంలో భాగంగా బాలల భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం మహమ్మదాబాద్ మండలం నంచర్ల గేట్‌లోని పల్లవి గార్డెన్‌లో తెలంగాణ పోలీస్ విమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో, మై ఛాయస్ ఫౌండేషన్ మరియు యంగిస్తాన్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో బాల పంచాయతీ కార్యక్రమం నిర్వహించారు.

## పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

### నారాయణపేట జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక

నారాయణపేట ప్రతినిధి జూన్ 06 ప్రజా జ్యోతి
ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలనీ, వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సూచించారు. మొక్కలు నాటడం, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వాతావరణ సమతుల్యత ను కాపాడాలని



## గొలుసుకట్టు వ్యాపారాల

# జోలికి వెళ్ళవద్దు

### నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్.వినీత్

### మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి

**నారాయణపేట ప్రతినిధి జూన్ 06**
**ప్రజా జ్యోతి**

ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగాచేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు.
మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్. ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి,



## నీట్-2026 రీ ఎగ్జామ్‌కు పకడ్బందీ

# ఏర్పాట్లు చేయాలి

- సోషల్ మీడియా వదంతులపై అప్రమత్తంగా ఉండాలి
- సీఎస్ రామకృష్ణారావు





మహబూబ్‌నగర్, జూన్ 6 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రాష్ట్రంలో జూన్ 21న నిర్వహించనున్న నీట్-2026 రీ ఎగ్జామ్ పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి అదనపు డీజీపీ మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితర

### బాల పంచాయతీలతో భవిష్యత్ నాయకుల

# తయారీకి నాంది



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ జానకి మాట్లాడుతూ పిల్లల్లో ఆత్మవిశ్వాసం, పట్టుదల, బాధ్యతాయుత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, సమస్యలను విశ్లేషించి పరిష్కరించే నైపుణ్యం, జట్టు భావన, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించడంలో బాల పంచాయతీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. గ్రామాల్లోని బాలబాలికల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకునేలా బాల పంచాయతీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. బాలల భద్రత, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన వంటి అంశాలపై బాల పంచాయతీ ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

గ్రామాభివృద్ధి, బాలల సంక్షేమ కార్యక్రమాల్లో పిల్లలను భాగస్వాములను చేయడం ద్వారా వారిలో నాయకత్వ సామర్థ్యాలు మరింత పెరుగుతాయని, భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి ఇది ఉపయోగపడుతుందని ఎస్పీ పేర్కొన్నారు. బాల పంచాయతీ సభ్యులు గుర్తించిన సమస్యలను అధికారులు సానుకూలంగా స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. బాలలకు అనుకూల వాతావరణం కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ జరీనా, డిప్యూటీ డీఈఓ శ్రీనివాస్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ డీఎస్పీ రమణారెడ్డి, సీడబ్ల్యూసీ చైర్మన్ నయీముద్దీన్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, వుమెన్ సేఫ్టీ వింగ్ ఇన్స్పెక్టర్ సైదారావు, ఎంఆర్ఓ మల్లికార్జున, ఎంఈఓ రాజు నాయక్, ఎంపీపీ నారాయణ, యంగిస్తాన్ ఫౌండేషన్ సభ్యురాలు జాగృతి, ఎన్జీఓ చిన్మయి థామస్, సర్పంచ్ రాంలాల్, మండల ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

కలెక్టర్ తెలిపారు. శనివారం మరికల్ మండలంలోని పెద్ద చింతకుంట గ్రామ సచివాలయం ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు రోడ్డు భద్రత, వర్షాకాలం నేపథ్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రత, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, వన మహోత్సవం, జల సంరక్షణ, పాఠశాలల్లో సౌకర్యాలు సహా తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ లో భాగంగా ఇంతవరకు తడి,పొడి చెత్త నిర్వహణ మాత్రమే చేశారని, ఇప్పుడు సుప్రీం కోర్టు గైడ్ లెన్స్ ప్రకారం తడి, పొడి చెత్తతో పాటు శానిటరీ, మెడికల్ వెస్ట్ చెత్తతో నాలుగు రకాలుగా సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. చెత్త సేకరణ విషయంలో గ్రామ సర్పంచి, కార్యదర్శి ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఇండ్లలో పోగయ్యే చెత్తను నాలుగు రకాలుగా నిల్వ చేసేలా గ్రామస్థులకు తెలియజేయాలని చెప్పారు. అలాగే ఉపాధి హామీ పథకం లో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రతీ రోజు మురుగు కాల్వలను శుభ్రం చేయించాలని కలెక్టర్ తెలిపారు. వీటితో పాటు గ్రామస్థులకు ఎస్. ఐ ఆర్ పట్ల సంపూర్ణ అవగాహన అవసరమని అభిప్రాయ పడ్డారు. బీ ఎల్ వో లు కొత్త ఓటర్ల ను నమోదు చేస్తారని, గతంలో గ్రామాల్లో నివాసం ఉండి, ఇప్పుడు వేరే ఊర్లకు వెళ్లిన వారు, చనిపోయిన ఓటర్ల ను తొలగించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ ఈ నెల 25 నుంచి మొదవుతుందని చెప్పారు. ఇండ్ల వద్దకు బి ఎల్ వో లు వచ్చి రెండు ఫారాలు ఇస్తారని, వాటిలో మన పూర్తి వివరాలను రాసి, సరైన ధృవ పత్రాలను జత చేసి బీ ఎల్ వోలకు తిరిగి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆ తర్వాత ఈ ఆర్ వో స్థాయిలో కొత్త ఓటరు జాబితాలను ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయ వద్ద ప్రచురిస్తారని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలియ చేయాలని కలెక్టర్ సూచించారు. 2002 లో ఉన్న మన ఓటరు సంఖ్య ను అనుసంధానం చేయాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం పెద్ద చింతకుంట గ్రామంలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ 80 శాతం పూర్తి అయిందని, పెండింగ్ లో ఉన్న మిగతా 20 శాతం కూడా వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను కూడా పూర్తి చేయాలన్నారు. వర్షాకాలం రాబోతోందని, అప్రమత్తంగా ఉండాలని, రోజు మురుగు కాల్వల ను శుభ్రం చేయించాలని, డెంగీ, మలేరియా ప్రబల కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆమె అధికారులకు సూచించారు. మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి తిరుపతమ్మ, జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, డిఆర్డిఓ వెంకట్ రాములు, డిపివో సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ రామ్ కోటి, ఎంపీడీవో పృథ్వీరాజ్, ఎంపీఓ పావని, గ్రామ కార్యదర్శి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# పట్టు పరిశ్రమలతో రైతులకు అధిక లాభాలు

**.... తెలంగాణ పట్టు పరిశ్రమ శాఖ జాయింట్ డైరెక్టర్ లత**

అచ్చంపేట జూన్ 6

పట్టు పరిశ్రమల ఏర్పాటు ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చని తెలంగాణ పట్టు పరిశ్రమ శాఖ జాయింట్ డైరెక్టర్ లత పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా , అచ్చంపేట మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన పట్టు పరిశ్రమ అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టు పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. పట్టు పురుగుల పెంపకానికి అవసరమైన షెడ్లు, పరికరాల ఏర్పాటు కోసం సబ్సిడీలు, రాయితీలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని పట్టు పరిశ్రమలను స్థాపించి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. గ్రామంలో ఇప్పటికే పట్టు పరిశ్రమలు నిర్వహిస్తున్న రైతులు గత రెండు మూడు సంవత్సరాలుగా మంచి లాభాలు పొందుతున్నట్లు తమ అనుభవాలను వివరించారు. పట్టు సాగు, పట్టు పురుగుల పెంపకం, మార్కెటింగ్ అవకాశాలపై అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగరత్నం, అసిస్టెంట్ డైరెక్టర్ జనార్ధన్, హార్టికల్చర్ అధికారి చంద్రశేఖర్, సెంట్రల్ సిల్క్ బోర్డు శాస్త్రవేత్తలు డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ మాధురి పాల్గొన్నారు. ఆదర్శ రైతు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు పలువురు రైతులు హాజరయ్యారు.




# నీట్-2026 రీ ఎగ్జామ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో నీట్ పరీక్ష ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోలు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 24 పట్టణాల్లో 208 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నీట్ పరీక్షకు 72,956 మంది విద్యార్థులు హాజరుకానుండటంతో అన్ని కేంద్రాల్లో బందోబస్తు, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని సూచించారు.

పరీక్ష కేంద్రాలను ప్రభుత్వ సంస్థల్లోనే ఏర్పాటు చేయాలని, అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో వ్యాపించే వదంతులపై వెంటనే స్పందించి అసత్య ప్రచారాన్ని అరికట్టాలని తెలిపారు. పరీక్ష రోజున ప్రశ్నపత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, తనిఖీలు, భద్రతా ఏర్పాట్లను ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించాలని పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో కూడా పరీక్ష నిర్వహణకు ఆటంకాలు కలగకుండా చూడాలని సూచించారు. అదనపు డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ మహిళా అభ్యర్థుల తనిఖీ కోసం మహిళా కానిస్టేబుళ్లను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు సీఎస్ వెల్లడించారు. 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాల్లో రూ.13,577 కోట్ల కనీస మద్దతు ధర జమ చేసినట్లు తెలిపారు. మహిళా సమాఖ్యలకు మంజూరు చేసిన 553 బస్సులను జూన్ 9న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సభ విజయవంతానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో 13 పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్‌లో 12, జడ్చర్లలో ఒక కేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 4,291 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు మధుసూదన్ నాయక్, హరిప్రియ, అదనపు ఎస్పీ ఎన్.బి రత్నం, డీఈఓ విజయ కుమారి, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ సురేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు

మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని ఎస్పీ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు.

సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎలాంటి మాయ మాటలు నమ్మరాదు అని ఎస్పీ తెలిపారు.

అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి, లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.

# రాజోలి తహసీల్దార్ కార్యాలయంలో రికార్డుల జారీపై జాప్యం ఆరోపణలు

## -ఖండించిన ఎమ్మార్వో

**అలంపూర్ డివిజన్ జూన్ 06(ప్రజా జ్యోతి)**

:జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని రాజోలి మండల రెవెన్యూ కార్యాలయంలో భూ రికార్డుల జారీ విషయంలో తీవ్ర జాప్యం జరుగుతోందని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు.నకళ్లు, పహాణీలు,ఆర్ఓఆర్,సాదా బైనామా పత్రాలు,రిజిస్టర్ డాక్యుమెంట్లు,పంచనామ పత్రాలు,మ్యుటేషన్ రికార్డులు,ప్రొసీడింగ్స్,ఓఆర్సీ తదితర ధృవీకరించిన పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ నెలల తరబడి అందడం లేదని వారు వాపోతున్నారు.రికార్డుల కోసం కార్యాలయానికి పలుమార్లు వెళ్లినా అధికారులు"అదిగో.. ఇదిగో.."అంటూ కాలయాపన చేస్తున్నారని మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధితులు ఆరోపించారు.భూ వివాదాలు,కోర్టు కేసులు,ప్రభుత్వ పథకాల కోసం అవసరమైన రికార్డులు సమయానికి అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.పచ్చర్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సమాచారం హక్కు చట్టం (ఆర్టీఐ) కింద కోరిన వివరాలు ఇప్పటికీ అందలేదని పేర్కొనగా,చిన్న ధన్వాడ గ్రామానికి చెందిన మరో వ్యక్తి ఆరు నెలలుగా రికార్డుల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపాడు.పెద్ద తాండ్రపాడ్ గ్రామానికి చెందిన 70 ఏళ్ల వృద్ధుడు సైతం పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశాడు.ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయాల్లో ఇలాంటి పరిస్థితులు




ఉండటం బాధాకరమని స్థానికులు పేర్కొన్నారు.రికార్డుల జారీ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి ఆధారాలతో సోమవారం నిర్వహించే ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు వెల్లడించారు.ఎమ్మార్వో వివరణ ఈ ఆరోపణలపై రాజోలి ఎమ్మార్వోను చరవాణి ద్వారా సంప్రదించగా ఆయనస్పందించారు.ముందుగా వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారంలో ఉన్న వార్తలను ఖండించారు. "అలాంటి సమస్య ఏదీ నా దృష్టికి రాలేదు.నా దృష్టికి వచ్చిన ప్రతి దరఖాస్తుదారుడి పని చేయించి పంపిస్తున్నాను.అవసరమైతే సంబంధిత వ్యక్తులను పిలిపించి సమస్యలను పరిష్కరిస్తున్నాను.సాధారణ పరిపాలనా కారణాలతో ఒక్కోసారి వారం రోజుల ఆలస్యం జరగవచ్చు.కానీ నెలల తరబడి ఉద్దేశపూర్వకంగా రికార్డుల జారీని నిలిపివేయడం లేదా ఆలస్యం చేయడం లేదని"ఎమ్మార్వో స్పష్టం చేశారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ కట్టుబడి ఉంటుంది




**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) జూన్ 06:**

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలోని 2వ,13వ వార్డులకు సంబంధించిన ప్రత్యేక వార్డు సభ మద్దిలేటి స్వామి ఆలయ ప్రాంగణంలో మున్సిపల్ చైర్మన్ సీఎం.సురేష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.సభలో ప్రజలు తమ సమస్యలు అభివృద్ధి అవసరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా,సంబంధిత శాఖల అధికారులు ప్రభుత్వ పథకాలు, సేవలపై అవగాహన కల్పించారు.రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్, వర్షాకాల ఆరోగ్య జాగ్రత్తలపై సూచనలు చేశారు.ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని,ప్రతి వార్డులో మెరుగైన మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తామని చైర్మన్ సీఎం సురేష్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు,ప్రజాప్రతినిధులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో 30 గొర్రెల మృతి

## బాధిత కుటుంబానికి అండగా సరిత తిరుపతయ్య

**ఇటిక్యాల, జూన్ 6:**

ఇటిక్యాల మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 44 వ హైవే రోడ్డుకు సమీపంలో ఉన్న హెచ్.పీ.పెట్రోల్ బంక్ జకాడ రోడ్డు ప్రమాదంలో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన అంజనమ్మకు చెందిన శనివారం 11:40 నిమిషాల సమయంలో సుమారు 30 గొర్రెలు మృతి చెందడంతో విషాదం నెలకొంది.ఈ ఘటనతో బాధిత కుటుంబం తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూసింది.అట్టివిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య (టీ జీఎస్ జి సిఎఫ్ ఎల్ ) చైర్మన్ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సరిత తిరుపతయ్య స్పందించారు.సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు.బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు జరిగిన నష్టంపై పూర్తి నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని పశుసంవర్ధక శాఖ అధికారులకు,వెటర్నరీ వైద్యాధికారులకు సూచించారు.సరిత తిరుపతయ్య మాట్లాడుతూ,బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పశుపోషణపై ఆధారపడి జీవనం సాగించే కుటుంబాలకు ఇలాంటి ఘటనలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను కలిగిస్తాయని అన్నారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.



# ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్,ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**ధరూర్ జూన్ 6(ప్రజా జ్యోతి):**

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలో 2026-27 విద్యా సంవత్సరానికి నాలుగు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతుల నిర్వహణకు అనుమతి లభించినట్లు మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు తెలిపారు.ధరూర్,కోతులగిద్ద,నీలహళ్లి,ఉప్పేరు ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రతి పాఠశాలకు ఒక ఇన్‌స్ట్రక్టర్, ఒక ఆయా పోస్టును భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.సంబంధిత గ్రామ పంచాయతీల పరిధిలోని అర్హులైన అభ్యర్థులు మాత్రమే ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 8వ,తేదీలోగా మండల వనరుల కేంద్రం(ఎంఆర్సీ) కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 8వ,తేదీ చివరి తేదీగా నిర్ణయించినట్లు మండల విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు.

# ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల చేరికకు కృషి చేద్దాం

## కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్

**గద్వాల జూన్ 06(ప్రజా జ్యోతి):**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని 21వ, వార్డు నల్లకుంట ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 21వ,వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.అనంతరం కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపొందించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు .ప్రధానోపాధ్యాయురాలు ఎస్.పద్మ మాట్లాడుతూ,బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులంతా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ తల్లిదండ్రులను కలుసుకుని పిల్లలను పాఠశాలకు పంపేలా అవగాహన కల్పిస్తామని తెలిపారు.కార్యక్రమం అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కల నాటే కార్యక్రమాన్ని కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ చేతుల మీదుగా ప్రారంభించారు.మొక్కలను సంరక్షిస్తూ ప్రతిరోజూ నీరు పోసి వాటి పెరుగుదలకు కృషి చేస్తామని ఉపాధ్యాయులు మహబూబ్ బాషా,విజయశ్రీ తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు ఫోటోగ్రాఫర్ బషీర్,మేదరి శ్రీను,మేదరి శేషన్న,అన్వర్,చిన్ని కృష్ణ,సాయి గణేష్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారంటీల అమలు కోరుతూ బీజేపీ వినతిపత్రం

గద్వాల జూన్ 06(ప్రజా జ్యోతి):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ,అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆరు గ్యారంటీల అమలుపై హామీలు ఇచ్చిందని,అయితే అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లు గడిచినా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.కల్యాణ లక్ష్మి పథకం కింద రూ.1లక్ష ఆర్థిక సాయం,తులం బంగారం అందజేస్తామని ప్రకటించిన హామీ అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే పెన్షన్ల పెంపు సహా ఇతర గ్యారంటీల అమలులో జాప్యం జరుగుతోందని విమర్శించారు.ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని,లేనిపక్షంలో ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటాన్ని కొనసాగిస్తుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, కౌన్సిలర్ చంద్రశేఖర్,మాజీ కౌన్సిలర్ శ్రీమన్నారాయణ,మండల అధ్యక్షుడు శ్రీనివాసులు,బీజేపీ సీనియర్ నాయకులు రజక నరసింహ,సంజీవరెడ్డి,మోహన్ రెడ్డి, సద్దల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సద్దలోనిపల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

**మల్దకల్ జూన్ 6(ప్రజా జ్యోతి):**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని సద్దలోనిపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి.సురేష్,గ్రామ సర్పంచ్ బెల్లం నరసింహులు,ఉపసర్పంచ్ పోతుల నరసింహులు,గ్రామ కార్యదర్శి రేణుక పాల్గొన్నారు.గ్రామసభలో జనాభా లెక్కలు,ఓటరు జాబితా సవరణలు,కొత్త ఓటర్ల నమోదు,వర్షపాత నమోదు,రైతు రిజిస్ట్రేషన్లు, ఉపాధి హామీ పథకం పనులు, పారిశుద్ధ్య నిర్వహణ,తాగునీటి సమస్యలు,ఇంటి వద్ద నుంచి సేకరించే ఘన వ్యర్థాల నిర్వహణ,ద్రవ వ్యర్థాల నిర్వహణ,ప్లాంటేషన్ కార్యక్రమాలు,జాతీయ కుటుంబ పోషణ పథకం తదితర అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి చర్చించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,వార్డు సభ్యులు,ప్రజాప్రతినిధులు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నల్లన్న,ఉపాధ్యాయులు,అంగన్‌వాడీ టీచర్లు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బిల్లుల కోసం బిల్డర్ల పోరుబాట

- జూన్ 18న ఛలో హైదరాబాద్
రూ.20 వేల కోట్ల బిల్లుల కోసం బిల్డర్ల ఉద్యమబాట
- బిల్లులు ఇవ్వండి... లేదంటే ఉద్యమమే : బిల్డర్లు
- పెండింగ్ బిల్లులతో కాంట్రాక్టర్ల విలవిల
- బిల్లులు రాక బిల్డర్ల ఆవేదన... రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధం






**మహబూబ్‌నగర్, జూన్ 6 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :** తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టర్ల ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోతే భారీ స్థాయిలో ఉద్యమం తప్పదని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బి ఎ ఐ) ప్రతినిధులు హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు దాదాపు రూ.20 వేల కోట్లకు చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ 18న హైదరాబాద్‌లో నిర్వహించనున్న "మా బిల్లులు -- రాష్ట్ర అభివృద్ధి" పేరుతో చేపట్టనున్న "ఛలో హైదరాబాద్" మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం మహబూబ్‌నగర్‌లో సన్నాహక సమావేశం, అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి.రవీందర్ రెడ్డి, డి.వి.ఎన్. రెడ్డి, ఈ.ఎస్.ఎన్. రెడ్డి, సీహెచ్ పవన్, జి.సంతోష్ రెడ్డి, ఆదిత్యతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాంట్రాక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన, తప్పుదారి పట్టించిన చెల్లింపు విధానాన్నే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వ ఖజానాలో నిధుల కొరత ఉన్నప్పటికీ కొత్త పనులకు టెండర్లు పిలుస్తూ, పనులు పూర్తయ్యాక బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్లను అప్పుల పాలుచేస్తున్నారని ఆరోపించారు. ఈ ఆర్థిక ఒత్తిడిని తట్టుకోలేక పలువురు కాంట్రాక్టర్లు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. ఆఫ్ఘనిస్తాన్ పార్లమెంట్ వంటి అంతర్జాతీయ స్థాయి నిర్మాణాలను విజయవంతంగా పూర్తి చేసిన తెలంగాణ కాంట్రాక్టర్లు తమ స్వరాష్ట్రంలోనే మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆర్ ఆండ్ బీ శాఖలో రూ.3 వేల కోట్ల బిల్లులు నిలిచిపోవడంతో రోడ్ల కాంట్రాక్టర్లు పూర్తిగా దివాళా స్థితికి చేరుకున్నారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అత్యవసర పనులకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి, అవసరం లేని పనులను తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించారు. ప్రస్తుతం లాభాల కోసం కాదని, తమ సొంత డబ్బుతో చేసిన పనులకు కనీసం పెట్టుబడైనా తిరిగి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పాత బిల్ మానిటరింగ్ సిస్టమ్ (బి ఎం ఎస్) ను వెంటనే పునరుద్ధరించి, సీనియారిటీ ప్రకారం పారదర్శకంగా బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీఐపీ సిఫార్సుల ఆధారంగా కాకుండా క్రమపద్ధతిలో చెల్లింపులు జరగాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే జూన్ 18న హైదరాబాద్‌లో ఎన్నడూ లేని విధంగా భారీ నిరసన చేపడతామని హెచ్చరించారు.

## ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం... గ్రామాభివృద్ధికి తోడ్పడుదాం




**అడ్డాకుల, జూన్ 6 ( ప్రజా జ్యోతి ) :** అడ్డాకుల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రామసభలో గ్రామ పరిశుభ్రత, ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ, సర్పంచ్ దశరథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దశరథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి వీధిలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. ప్లాస్టిక్ కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోవడంతో పాటు ప్రాణాంతక క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు.గ్రామంలోని ప్రతి వీధిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారం ఎక్కడ పడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ముఖ్యంగా మహిళలు ప్లాస్టిక్ వ్యర్థాలను వీధుల్లో వేయకుండా చెత్త బండి వచ్చినప్పుడు అందులోనే వేయాలని మహిళా సంఘాల సభ్యులకు తెలిపారు. ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దితేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గ్రామ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మహిళలు, గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జలదోపిడిపై సమగ్ర విచారణ జరపాలి..!

- లిక్కర్ ఫ్యాక్టరీ వ్యర్థాలతో కృష్ణా జలాలు కలుషితం
- నదీ జలాల అక్రమ తరలింపుపై గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయిస్తాం..
- బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



**పెబ్బేరు, జూన్ 6 (ప్రజాజ్యోతి):** కృష్ణానది జలాలను అక్రమంగా వినియోగిస్తూ, ఫ్యాక్టరీ వ్యర్థాలతో నదీ జలాలను కలుషితం చేస్తున్న ఎబిడి లిక్కర్ ఫ్యాక్టరీపై సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం పెబ్బేరు మండలంలోని రంగాపూర్ శివారులో ఉన్న ఎబిడి లిక్కర్ ఫ్యాక్టరీ సమీపంలోని కృష్ణానది పరివాహక ప్రాంతాన్ని బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఫ్యాక్టరీ అక్రమ నీటి వినియోగంపై గత కొన్ని నెలలుగా ప్రజల నుంచి తమకు అనేక ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండానే కృష్ణానది నీటిని వినియోగిస్తున్నారని, ఫ్యాక్టరీ నుంచి వెలువడే వ్యర్థాలను కూడా నదిలో కలుపుతున్నట్లు సమాచారం అందిందన్నారు. వేసవికాలంలో కృష్ణానది నీటిమట్టం గణనీయంగా తగ్గిపోవడంతో రైతులు సాగునీటి కొరతను ఎదుర్కొంటున్నారని, ఇటీవల బీచుపల్లి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తాగునీటి సమస్య కూడా తీవ్రంగా ఉందని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఫ్యాక్టరీ యాజమాన్యం భారీ సామర్థ్యం గల మోటార్ల ద్వారా నది నీటిని ఫ్యాక్టరీకి తరలించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. నిబంధనల ప్రకారం నదీ జలాలకు తాగునీరు, సాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉండగా, ప్రజలు మరియు రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో పరిశ్రమలు జలదోపిడికి పాల్పడడం సమంజసం కాదని పేర్కొన్నారు. పట్టపగలు జరుగుతున్న ఈ వ్యవహారంపై ఇరిగేషన్ శాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వెంటనే జోక్యం చేసుకుని కృష్ణానది జలాల అక్రమ వినియోగంపై సమగ్ర విచారణకు ఆదేశించాలని కోరారు. ఫ్యాక్టరీ వ్యర్థాల కారణంగా కృష్ణానది జలాలు కలుషితమై జీవరాశులు మృతి చెందుతున్నాయని ఆరోపించిన ఆయన, ఈ అంశంపై చెన్నైలోని గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, నాయకులు దేవర శివ, బత్తుల జితేందర్, రామన్ గౌడ్, బీచుపల్లి సర్పంచ్ బీసిరెడ్డి, ఉపసర్పంచ్ నాగరాజు, ఆదామ్, రాజశేఖర్ గౌడ్, వీరేష్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత పాటించి వ్యాధులను దూరం చేసుకోవాలి : ఏపీఓ ధనంజయరాజు



**చిన్నంబావి, జూన్ 6 (ప్రజాజ్యోతి)** మండలంలోని చిన్నంబావి గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రత్యేక ప్రణాళికలో భాగంగా శనివారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఓ ధనంజయరాజు పాల్గొని గ్రామస్తులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.గ్రామ సర్పంచ్ దివ్యశ్రీ రంజిత్‌కుమార్, ఉపసర్పంచ్ బిచ్చన్న, పంచాయతీ కార్యదర్శి సుభాషిణి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పారిశుద్ధ్య నిర్వహణ, వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఏపీఓ ధనంజయరాజు మాట్లాడుతూ. గ్రామంలోని వీధులు, కాలువలు, పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటే మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులను నివారించవచ్చన్నారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యవంతమైన సమాజానికి పునాదిగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుభాషిణి, ఏఈఓ, ఉపసర్పంచ్ బిచ్చన్న, వార్డు సభ్యురాలు సుగుణమ్మ, మాజీ సర్పంచ్ రంజిత్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్ మంజుల, సీనియర్ మేట్ మధు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయాన్ని పరిశీలించిన కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి జూన్ 06 ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట నిరుపయోగంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ దుకాణ సముదాయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పరిశీలించారు. మార్కెట్ సముదాయం లోపలి ఓపెన్ షెడ్ల ను తిరిగి చూశారు. సముదాయ వ్యయం, నిర్మాణం, ప్రారంభం తర్వాత ఎన్ని నెలల పాటు వినియోగంలో ఉంది? ప్రస్తుత పరిస్థితి గురించి పుర కమిషనర్ శంకర్ ను అడిగి తెలుసుకున్నారు.



## ప్రజలకు మెరుగైన పోలీసు సేవలే లక్ష్యం : ఎస్పీ జానకి

**మహమ్మదాబాద్, జూన్ 6 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :** మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ దరావత్ జానకి శనివారం సందర్శించి స్టేషన్ నిర్వహణ, పెండింగ్ కేసులు, శాంతిభద్రతల పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల పురోగతి, సిబ్బంది పనితీరును పరిశీలించిన ఎస్పీ, ప్రజలకు సత్వర, పారదర్శక మరియు నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని అధికారులకు సూచించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెంపొందేలా పని చేయాలని తెలిపారు. మహిళలు, పిల్లల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, ప్రజలతో సత్సంబంధాల పెంపుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ గాంధీ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ వి.శేఖర్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# పాలమూరు ప్రాజెక్టుపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు

## ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**మహబూబ్‌నగర్, జూన్ 6 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
: పాలమూరు --రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు వచ్చేది కేవలం కేసీఆర్‌ను విమర్శించడానికేనని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆరోపించారు.
మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, డా.సి.లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, అంజయ్య యాదవ్, మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వాల్యా నాయక్, ఇంతియాజ్ తదితరులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
రెండున్నరేళ్ల ముఖ్యమైన సమయాన్ని సీఎం వృథా చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ పాదయాత్ర ప్రకటించిన తరువాతే సీఎం జిల్లా పర్యటనకు వచ్చారని అన్నారు. కేసీఆర్‌ను తిట్టడానికే కోట్ల రూపాయలు ఖర్చు చేసి పర్యటనలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల సమీక్ష పేరిట సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ పనులు ఎక్కడి వరకు వచ్చాయి, ఇకపై ఏం చేయబోతున్నారు అన్న దానిపై ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదన్నారు. భూ సేకరణ జరగలేదని ప్రభుత్వం చెబుతోందని, కానీ ఐదు రిజర్వాయర్ల కోసం ఇప్పటికే 27 వేల ఎకరాలు భూసేకరణ చేసినట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో మహబూబ్‌నగర్ జిల్లాలో లక్ష ఎకరాలకు కూడా సాగునీరు లేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే సమయానికి ఎనిమిదిన్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని పేర్కొన్నారు. ఒక్క ఎకరానికి కూడా కొత్తగా నీళ్లు ఇవ్వకుండా సాగు విస్తీర్ణం పెరిగిందని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదమన్నారు. జూరాల ప్రాజెక్టు సోర్స్‌తో పాలమూరు --రంగారెడ్డి ప్రాజెక్టుకు నీళ్లు ఎలా అందిస్తారో సీఎం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.
సీఎం దృష్టి తెలంగాణ ప్రయోజనాల కంటే ఆంధ్రాకు లాభం ఎలా జరుగుతుందన్న దానిపైనే ఉందని ఆరోపించారు. కర్ణాటక ఆడుతున్న రాజకీయ ఆటలో రాష్ట్ర ప్రభుత్వం పావులా మారిందన్నారు. కానాయపల్లి ఆర్ అండ్ ఆర్ సమస్యపై ఇప్పటి వరకు ఎలాంటి పరిష్కారం చూపలేదని, స్థానిక ఎమ్మెల్యే కూడా సీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లలేదని విమర్శించారు. "జిల్లాకు వచ్చినాం.. పోయినాం" అన్నట్లుగా కాకుండా పనులు జరిగేలా ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు. పాలమూరు ప్రాజెక్టు పూర్తి కోసం ఏడాదికి రూ.20 వేల కోట్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం రెండున్నరేళ్లలో రూ.500 కోట్లు కూడా విడుదల చేయలేదని ఆరోపించారు. బీజేపీ జాతీయ హోదా ఇస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. కేసీఆర్‌కు పాలమూరు జిల్లా మీద ప్రేమ ఉండటం వల్లే పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు చేపట్టారని, కోర్టు కేసులు పెట్టి అడ్డుకోకపోయి ఉంటే తమ హయాంలోనే ప్రాజెక్టు పూర్తయ్యేదని పేర్కొన్నారు. సీఎం ఇప్పటికైనా మేలుకోకపోతే పాలమూరు ప్రజల ముందు దోషిగా నిలబడతారని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే చొరవతో నూతన మంచినీరు బోరు ఏర్పాటు

**నారాయణపేట ప్రతినిధి జూన్ 06 ప్రజా జ్యోతి**
నారాయణపేట మండలంలోని పేరపల గ్రామంలో ఎనిమిదో వార్డులో లో వార్డు ప్రజలు తాగు నీటి సమస్య గురించి,వార్డ్ మెంబర్ బి లక్ష్మి గ్రామ సర్పంచ్ ఆంజనేయులు ద్రుష్టికి తీసుకెళ్ళడంతో, గ్రామ సర్పంచ్ ఆంజనేయులు , స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి వెంటనే ఎమ్మెల్యే చొరవతో ఆ కాలనీ వాసుల కోరిక మేరకు నూతనబోర్ వేయించడం జరిగింది, నూతన బోరు ఏర్పాటు చేయడం జరిగింది, నూతన బోరులో మంచినీరు పడడంతో స్థానికులతో కలిసి ఈరోజు నూతన బోరు ఏర్పాటు ప్రారంభించిన గ్రామ సర్పంచ్- ఆంజనేయులు, ఉప సర్పంచ్ మోహన్ చారి -రేణుక,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శంకర్( ఎస్. ఎంపీటీసీ) రాంగోపాల్, బాలరాజ్ వెంకటప్ప , గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు మరియు, అంబేద్కర్ సంఘం సభ్యులు, ఎమ్మెల్యే మరియు కుంభం శివకుమార్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ నాయకులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు
16



# జిల్లెడుదిన్నెలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహణ

**వడ్డేపల్లి జూన్ 06(ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా శనివారం జిల్లెడుదిన్నె గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ సర్పంచ్ జి.సువర్ణమ్మ వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన,పంచాయతీ కార్యదర్శి అశోక్ సమన్వయంతో గ్రామసభ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ)రామకృష్ణ, మండల విద్యాధికారి నరసింహులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ రామకృష్ణ మాట్లాడుతూ,గ్రామ ప్రజలు పరిశుభ్రమైన నీటిని వినియోగిస్తూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి గ్రామ పంచాయతీ అందించిన చెత్త బుట్టల్లో వేయడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు.అర్హత కలిగి ఇంకా పెన్షన్ పొందని వృద్ధులు,వికలాంగులు, వితంతువులు,57 సంవత్సరాలు నిండిన వృద్ధాప్య పెన్షన్ అర్హులు నేరుగా పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.అలాగే ఎల్-1జాబితాలో ప్రత్యామ్నాయ శీర్షికలు:99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా గ్రామసభ,పరిశుభ్రత,భద్రతపై గ్రామస్థులకు అవగాహన.జిల్లెడుదిన్నెలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం. పెన్షన్లు,గృహాలు,ఓటరు జాబితాపై ఎంపీడీఓ కీలక సూచనలు ఉన్న అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం గృహాలు మంజూరు చేస్తోందని పేర్కొన్నారు.18 సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని,ర్యాష్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే వాటిని సవరించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు.వర్షాకాలంలో ఉరుములు,పిడుగులు సంభవించే





సమయంలో రైతులు చెట్ల కింద నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,వివిధ శాఖల గ్రామస్థాయి అధికారులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# బడిబాటతో విద్యా చైతన్యం

### - ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెంచాలి -డీఈఓ విజయకుమారి



**మహబూబ్ నగర్, జూన్ 6 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**
నేటి బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి భూత్పూర్ మండలంలోని వెల్కిచర్ల గ్రామ సభలో పాల్గొని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు అవసరాన్ని గ్రామస్తులకు వివరించారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలల ద్వారానే పొందగలడని ఆమె పేర్కొన్నారు.ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు, మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అనంతరం భట్టుపల్లి తండాలో ఏర్పాటు చేసిన తాత్కాలిక పాఠశాలను పరిశీలించి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ సుధాకర్ రెడ్డి, ఎంఈవో ఉషారాణి, ఆయా గ్రామాల సర్పంచ్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలి

### - డీఈఓకు వినతిపత్రం సమర్పణ



**మహబూబ్‌నగర్, జూన్ 6 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని సమతా రక్ష జ్యోతి సేవా సమితి సభ్యులు జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారిని కోరారు. ఈ మేరకు డీఈఓ వినతిపత్రం సమర్పించారు. క్రిస్టియన్‌పల్లి ఆదర్శనగర్ డబుల్ బెడ్రూమ్ కాలనీ, తండాలో సుమారు 400 కుటుంబాలు నివసిస్తున్నాయని, వీరిలో ఎక్కువ మంది రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలేనని తెలిపారు. తమ పిల్లలను దూర ప్రాంతాలకు చదువుకోసం పంపించడం ఆర్థికంగా భారమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదర్శనగర్‌లో ప్రభుత్వ పాఠశాల లేకపోవడంతో చిన్నారులు విద్యాభ్యాసంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొంతమంది విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొంటోందన్నారు. పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలంటే ఈ ప్రాంతంలోనే ప్రీ-ప్రైమరీ మరియు ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు.
అలాగే ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు అవసరమైన స్థలం సహా అన్ని విధాల సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని సమతా రక్ష జ్యోతి సేవా సమితి సభ్యులు తెలిపారు. అధికారులు స్పందించి తక్షణమే ప్రభుత్వ పాఠశాల మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# సోమవారం ప్రజావాణి రద్దు

### జూన్ 15 నుంచి పునఃప్రారంభం

వనపర్తి ప్రతినిధి, జూన్ 6 (ప్రజాజ్యోతి): ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జూన్ 8న జిల్లాలోని గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక గ్రామసభల నిర్వహణ కారణంగా కలెక్టరేట్‌తో పాటు ఆర్డీవో కార్యాలయాల్లో కూడా ప్రజావాణి కార్యక్రమం ఉండదని స్పష్టం చేశారు. ఫిర్యాదులు, అర్జీలు సమర్పించేందుకు ప్రజలు ఎవరూ రావద్దని సూచించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరిన కలెక్టర్, జూన్ 15వ తేదీ నుంచి ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు.

# ప్రజా భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

**-గ్రామ ప్రగతికి ప్రత్యేక గ్రామ సభలు దోహదం**
**-ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్.**

**చిన్నంబావి, జూన్ 06 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామంలో శనివారం నాడు గ్రామసభ ను నిర్వహించారు. గ్రామ ప్రగతి, అభివృద్ధిపై చర్చించుకోవడానికి ప్రత్యేక గ్రామ సభలు దోహద పడతాయని, ప్రజల.భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి కార్యాచరణ, ప్రణాళిక రూపొందించవచ్చని ఎంపిడిఓ సుర్ణ ఆదర్శ్ గౌడ్ గ్రామ సర్పంచ్ కమల భాయి పేర్కొన్నారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ. వర్షాకాల సన్నద్ధత, పంట మార్పిడి, వ్యవసాయ, ఉద్యానవన శాఖల కార్యాచరణ ప్రణాళిక, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, విపత్తుల నిర్వహణ, పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, జల సంరక్షణ, అరైవ్-అలైవ్ తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు. తమ మండల, గ్రామాల్లో ఉన్న అధికారులు శాఖల వారీగా ఏయే కార్యక్రమాలు చేపడుతున్నారు అనే విషయాలపై సంపూర్ణ అవగాహన ప్రజలు కలిగి ఉండాలని అన్నారు.వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయడం గ్రామ పంచాయితీ బాధ్యత అని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ -2026 పై ప్రజలు ఖచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్త గా వేరు చేసి గ్రామ పంచాయితీ వాహనానికి అందించాలని అన్నారు. మన ఆరోగ్యం పాడవకుండా ఉండాలంటే స్వచ్ఛందంగా ఈ సూచనలు పాటించాలని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి క్రమం తప్పకుండా నీటి ట్యాంకులను బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు రాకుండా స్వచ్ఛమైన నీటి సరఫరా అందించే బాధ్యత అధికారులపై ఉంటుందని, నీటి సరఫరా, నిర్వహణ సక్రమంగా లేకపోతే ప్రజలు అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే





బీఎల్ ఓ లకు ప్రజలు సహకరించాలని అన్నారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆదర్శ్ గౌడ్, గ్రామ సర్పంచ్ కమలాబాయి, ఉపసర్పంచ్ బి.శివుడు, పంచాయతీ కార్యదర్శి గోపాల్‌రెడ్డి, ఏఈఓ, వార్డు సభ్యులు, కోట్ల రాము, గోవిందు, అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, ఆశా వర్కర్లు లక్ష్మి, సుజాతతో పాటు అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా నేషనల్ వైడ్ అగ్రి క్రెడిట్ క్యాంపులు

**-తక్షణమే వ్యవసాయ రుణాలు మంజూరు**
**-హైదరాబాద్ రీజినల్ హెడ్ గజేంద్ర సింగ్ చౌహాన్**

అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) జూన్ 06:
రైతులకు సులభంగా పెట్టుబడి సాయం అందించి భారతదేశ గ్రామీణ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చి ఒక విప్లవాత్మక మార్పు తేవడానికి ఉద్దేశించిన కార్యక్రమమే నేషనల్ వైడ్ మెగా అగ్రికల్చరల్ క్రెడిట్ అవుట్ రిచ్ అని హైదరాబాద్ లో శనివారం రోజు రీజనల్ హెడ్ గజేంద్ర సింగ్ చౌహాన్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల కేంద్రంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రైతులకు,ఖాతాదారులకు శనివారం రుణ సదుపాయాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు బ్యాంకుల చుట్టూ తిరిగి రుణాలు పొందడం ఒక పెద్ద సమస్యగా మారిందని ఆ ఈ ఇబ్బందిని తొలగించడానికి బ్యాంకే నేరుగా రైతుల వద్దకు వెళ్లేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు.
దానికోసం దేశవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయాల పరిధిలో ఒకేసారి వందలాది చోట్ల వ్యవసాయ రుణాల పంపిణీ శిబిరాలను నిర్వహిస్తున్నామని ఈ క్యాంపులలో రైతుల దరఖాస్తులను,భూమి పత్రాలను అక్కడికక్కడే పరిశీలించి,అతి తక్కువ సమయంలో రుణాలను మంజూరు చేస్తారని తెలిపారు.రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా,నేరుగా బ్యాంక్ అధికారుల ద్వారానే పారదర్శకంగా సేవలు పొందేలా చేయడం దాని ప్రధాన ఉద్దేశం అన్నాడు. కేవలం పంటల సాగుకే కాకుండా,వ్యవసాయ అనుబంధ రంగాలన్నింటికీ పెద్ద పీట వేస్తారని కిసాన్ క్రెడిట్ కార్డు ను ఉపయోగించి రైతులకు అత్యంత తక్కువ వడ్డీ రేట్లకే ప్రభుత్వ సబ్సిడీతో కలిపి పంట పెట్టుబడి రుణాలు అందించడం జరుగుతుందన్నారు.
వ్యవసాయ యాంత్రీకరణ అయిన ట్రాక్టర్లు,హార్వెస్టర్లు, పవర్ టిల్లర్లు, డ్రోన్లు మరియు ఇతర ఆధునిక వ్యవసాయ పరికరాల కొనుగోలు రుణాలతో పాటుగా వ్యవసాయ అనుబంధ రంగాలైన డైరీ ఫార్మింగ్ (పశుపోషణ), కోళ్ల పెంపకం (పౌల్ట్రీ), మత్స్య పరిశ్రమ (ఫిషరీస్),గొర్రెలు/మేకల పెంపకానికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. మహిళలకు
గ్రామీణ మహిళా స్వయం సహాయ సంఘాలకు పెద్ద ఎత్తున బ్యాంక్ లింకేజ్ రుణాల పంపిణీఅందించడంతోపాటు కోల్డ్ స్టోరేజీలు, గోదాములు,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు కేంద్ర ప్రభుత్వ అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్







కింద రాయితీతో కూడిన రుణాలుఅందజేస్తుందన్నారు.దీని వల్ల రైతులకు లభించే ప్రయోజనాలు పెట్టుబడి పెట్టి విత్తనాలు వేసే సమయానికే నేరుగా చేతికి డబ్బు అందడం వల్ల పంట సాగు సజావుగా సాగుతుందని ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దోపిడీ నుండి పేద రైతులకు విముక్తి లభిస్తుందన్నారు.పశు పోషణ,కోళ్ల పెంపకం వంటి వాటికి రుణాలు ఇవ్వడం ద్వారా రైతులకు కేవలం పంటలపైనే కాకుండా అదనపు జీవనోపాధి దొరుకుతుందన్నారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేపట్టిన నేషనల్ వైడ్ మెగా అగ్రికల్చర్ క్రెడిట్ రీచ్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో సామాన్య రైతులకు బ్యాంకింగ్ సేవలు కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.
జోగులాంబ గద్వాల జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ,రైతులు మొబైల్ బ్యాంకింగ్, సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.మోసాల నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. హైదరాబాద్ రీజియన్ లో సుమారు 50 కోట్ల విలువైన వ్యవసాయ రుణ మంజూరు పత్రాలను రైతులకు అందజేసిందని ఇందులో ఇటిక్యాల శాఖ ఒక్కటే రెండు కోట్ల విలువైన వ్యవసాయ రుణాలను మంజూరు చేసిందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఇటిక్యాల ఎమ్మార్వో శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సలోమి,స్థానిక సర్పంచి జీవన్ రెడ్డి,బ్యాంకు సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నిక



**(ప్రజా జ్యోతి)/6/జూన్ /2026**

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షుడు పాలెం వెంకటయ్య. హాజరై మాల సామాజిక వర్గానికి చెందిన వారు ఇప్పటికీ అన్ని రకాలుగా వెనుకబడియున్నారు అన్నారు. మాలలను విద్యాపరంగా ఉద్యోగ పరంగా ముందుకు వెళ్లే విధంగా మాల ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ పనిచేస్తుందని అన్నారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన వారికి ఉమ్మడి రిజర్వేషన్లు అంబేద్కర్ కల్పించడం జరిగింది. కానీ కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం మాల మాదిగలను విభజించి పాలించాలని కుట్రలో భాగంగానే రిజర్వేషన్ వర్గీకరణ జరిగింది అని అన్నారు. దేశంలో 95% లో ఉన్న బహుజన కులాలకు ఎలాంటి రాజ్యాధికారం ఆర్థిక అభివృద్ధికి దూరంగా ఉన్నారు కానీ కేవలం ఉమ్మడి రిజర్వేషన్ల వలన మాలలు లాభపడ్డారని రిజర్వేషన్ వర్గీకరణ చేయడం సరైంది కాదని అన్నారు . ఏది ఏమైనా మాలలు విద్యాపరంగా ముందు ఉండాలన్నారు. అంబేద్కర్ చదువుకోవడం వల్ల ప్రపంచ మేధావిగా గుర్తింపు లభించింది. అదేవిధంగా మాలలు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలను పొందాలని వారికి కావలసిన సదుపాయాల కోసం ఒకరికి ఒకరు సహకరించుకోవడం కోసమే ఈ మాల ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండారి చంద్రశేఖర్ నేరేటి మల్లికార్జున్ ఎర్ర కృష్ణ పాల్గొని మురారి దొడ్డి నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# పిఎంఎస్ వి ఏ నిధి పథకం రుణాలు తీసుకొని వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలి



**నారాయణపేట ప్రతినిధి జూన్ 06 ప్రజా జ్యోతి**

కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి ఆత్మ నిర్భర్ నిధి ద్వారా వీధి విక్రయదారులు రుణాలు తీసుకొని వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్/కమిషనర్ శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్ అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం లో మెప్మా ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండర్ లకు పిఎం ఎస్ వి ఏ నిధి పథకం లో భాగంగా స్పెషల్ క్యాంప్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... స్ట్రీట్ వెండర్ లు ఈ పథకం ద్వారా లోన్ లు అందరూ తీసుకొని సద్వినియోగం చేసుకోలన్నారు. కొత్త స్ట్రీట్ వెండర్ లను గుర్తించి వారికి కూడా బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏల్ డిఎం విజయ్, టిజీబీ బ్యాంకు మేనేజర్, ఎస్ బీఐ సివిల్ లైన్ బ్యాంకు మేనేజర్, ఎస్ బిఐ బ్యాంక్ మేనేజర్, మెప్మా డిఎంసీ శివ కుమార్, టి యల్ ఎఫ్ అధ్యక్షురాలు సాయికుమారి, మెప్మా స్టాఫ్ , ఆర్పీలు, వీధి విక్రయదారులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకులు మోసటి రాజు జన్మదిన వేడుకలు

నారాయణపేట ప్రతినిధి జూన్ 06 (ప్రజా జ్యోతి)
నారాయణపేట జిల్లా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మోసటి రాజు జన్మదిన వేడుకలో భాగంగా ఆయన నివాసం లో జరిగిన వేడుకలో నారాయణపేట మున్సిపాలి 7 వ కౌన్సిలర్ నాదేపల్లి భరత్ పాల్గొన్ని షాలువ తో సత్కరించారు, ఈ కార్యక్రమం లో స్థానిక టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు స్టిల్ రాజు, అనిల్ కుమార్, లక్ష్మణ్, మరియు టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి సమీర్ పాల్గొన్నారు



# పాఠశాలల పునః ప్రారంభం నాటికి మరమ్మతు పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.



**నారాయణపేట ప్రతినిధి జూన్ 06 (ప్రజా జ్యోతి)**
పాఠశాలల పునః ప్రారంభం నాటికి మరమ్మతు పనులన్నింటినీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు.
శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లాలోని కస్తూర్బా గాంధీ పాఠశాలల ఎస్. వో లు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, ఎస్సీ, ఎస్టీ వసతి గృహ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 12 పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయని, అంతలోపు జిల్లాలోని 11 కేజీబీవీలలో మైనర్ రిపేర్ పనులన్నీ పూర్తి కావాలన్నారు. మేజర్ రిపేర్ పనులను రెండు నెలల్లో పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని ఉట్కూర్ కేజీబీవీ పాఠశాల ప్రహరీ నిర్మాణం వివాదాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించి పనులు ప్రారంభింప చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఉట్కూర్ కేజీబీవీ లో ఇంటర్ పూర్తయిన విద్యార్థినులు ఎవరెవరు ఎక్కడెక్కడ చదువు తున్నారో వివరాలు సేకరించి ఇవ్వాలని కలెక్టర్ ఎస్. వో కు సూచించారు. అలాగే మద్దూరు, మాగనూరు, మక్తల్ కేజీబీవీ పాఠశాలల మరమ్మతు పనుల గురించి అధికారులు, ఎస్.వో లను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల పునః ప్రారంభం నాటికి అన్ని కేజీబీవీలు, ఎస్సీ ఎస్టీ వసతి గృహాలను శుభ్రం చేయించి, అవసరమైన పాఠశాలలో పెయింటింగ్ పనులు, చిన్న చిన్న ఎలక్ట్రికల్ పనులను, తాగునీటి పైప్ లైన్ పనులను వెంటనే చేయించాలన్నారు. మళ్ళీ రెండు నెలల్లో సమావేశం నిర్వహిస్తానని, ఆ సమావేశానికి పూర్తి వివరాలతో రావాలని ఎస్.వో లను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీ సీ డీ వో సంగీత, సాంఘిక సంక్షేమ శాఖ/ వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు, ఎస్. వో లు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించుకోవాలి

## ఎంపీఓ బాలాజీ, సర్పంచ్ వెంకట్రాములు గౌడ్



**నారాయణపేట ప్రతినిధి జూన్ 06 ప్రజా జ్యోతి**
నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామం అభివృద్ధి చెందాలంటే రాజకీయాలకతీతంగా అందరూ సహకరిస్తేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని స్పెషల్ ఆఫీసర్ ఎం.పి.ఓ బాలాజీ మరియు గ్రామ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్ అభిప్రాయ పడ్డారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ఈరోజు కోటకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించి రాబోయే వర్షాకాలంలో అధికారులు పూర్తి స్థాయిలో పారిశుధ్యం, మురికి కాలువల పూడికతీత, పొదల తొలగింపు మరియు వీధి దీపాల నిర్వహణ, తాగునీటి నిర్వహణ
ఘన వ్యర్థాల నిర్వహణ,
జల సంరక్షణ -- మన సంరక్షణ (వర్షపు నీటి సంరక్షణ) పై అవగాహన,మొక్కల పెంపకం,ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర సవరణ -- ,రైతు నమోదుజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్జీఎస్ ) అంశాల పైన సూచనలు చేశారు.. ఇట్టి గ్రామ సభలో వార్డు సభ్యులు గాజుల భగవాన్ శంకర్ , ఎల్లనోల్ల రామకృష్ణ,అంగడెల్లి పరుశురాం,ఎదురింటి లక్ష్మీ ,కమ్మరి మహేష్,పేరపల్ల రఫీ, కోస్గి లక్మయ్య, మాజీ వార్డు సభ్యులు మల్లేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి చాణుక్య రెడ్డి, అన్ని గ్రామ స్థాయి లైన్ డిపార్ట్మెంట్స్, ఏపిఎం మరియు అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు,ప్రజలు,పౌరులు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొని తమ గ్రామంలోని సమస్యలను గ్రామ సభలో తెలియజేయటం జరిగింది..ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని పాలక మండలి హామీ ఇవ్వటం జరిగింది..

# నూతన కలెక్టరేట్ నిర్మాణ పనుల పరిశీలన

**నారాయణపేట ప్రతినిధి జూన్ 06 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద రూ.55 కోట్ల నిధులతో కొనసాగుతున్న నూతన కలెక్టరేట్ సమీకృత భవన సముదాయ నిర్మాణ పనులను శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పరిశీలించారు. ఇప్పటి దాకా జరిగిన నిర్మాణ పనుల గురించి ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవన సముదాయ నిర్మాణ పనులతో పాటు బయట రోడ్లు, ఇతర పనులు మొదలు పెట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. భవన సముదాయంలో ఎలక్ట్రికల్, ప్లంబింగ్, బయట డ్రైనేజీ పనులు ఎంత వరకు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. సోమవారం నుంచి 100 కు పైగా మనుషులను పురమాయించి మిగిలిన పనులన్నింటినీ వేగంగా





పూర్తి చేయాలన్నారు. కలెక్టరేట్ లోపల భాగంలో ఇంటీరియర్ డిజైన్, మీటింగ్ హాల్ పెయింటింగ్స్ సుందరంగా ఉండాలన్నారు. జిల్లా అధికారుల చాంబర్స్ కోసం గ్లాస్ మాడిఫికేషన్ పనులను జాగ్రత్తగా చేయాలన్నారు. భవన సముదాయ ఆవరణలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని, మళ్ళీ వర్షాకాలం ప్రారంభమైతే రోడ్లు వేయడం వీలు కాదన్నారు. అలాగే బయట ఆవరణలో ప్లానిటేషన్, బ్యూటిఫికేషన్ ( సుందరీకరణ) పనుల కోసం ఆర్ అండ్ బీ ఉన్నతాధికారుల నుంచి హెచ్ ఎం డీ ఏ కు ప్రతిపాదనలు పంపించాలని, ఆయా పనులను వాళ్ళు చూసుకుంటారని కలెక్టర్ అధికారులకు సూచించారు. రివైజ్డ్ ప్రతిపాదనలు పంపించామని, నిధుల విడుదలలో జాప్యం ఉండదని, జూన్ నెలాఖరు వరకు పనులన్ని పూర్తి కావాలని ఆమె స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈ ఈ వెంకట రమణ, ఏ. ఈ, సిబ్బంది, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకై ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించుటకు గ్రామ ప్రజా ప్రతినిధులు పౌరుల పట్ల బాధ్యతను వహించాలి.



**నారాయణపేట ప్రతినిధి జూన్ 06 (ప్రజా జ్యోతి)**
శుక్రవారం కోటకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామంలో నెలకొన్న సమస్యలను సర్పంచి పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. జరిగింది అన్నారు గ్రామ యువకుడు +.మల్లేష్ ప్రధానంగా వీధి దీపాలు మురికి కాలువలు సిసి రోడ్లు అదేవిధంగా ప్రాథమిక పశు వైద్య సేవలను ప్రజలకు అందించాలని కోరడం జరిగింది. ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా వారికి సరిపడా ఔషధాలను విషపూరిత సర్పాల నుంచి ప్రమాదాలకు గురైన వారికి అంబులెన్స్ సౌకర్యాన్ని మోటార్ వెహికల్ లను అందుబాటులో ఉంచాలని కోరడం జరిగింది.

# బిచ్చలి రమేష్ ఆర్మీకి సెలెక్ట్ కావడం గ్రామాని మండలానికి కూడా గర్వకారణం

## టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్



**నారాయణపేట ప్రతినిధి జూన్ 06 (ప్రజా జ్యోతి)**
శుక్రవారం బాప న్ పల్లి గ్రామానికి బిచ్చలి రమేష్ భారత సైన్యం లో ఉద్యోగం వచ్చినందున ఈరోజు బాపన్ పల్లి గ్రామ సర్పంచ్, టిఆర్ఎస్ పార్టీ నారాయణ పేట్ జిల్లా అధ్యక్షులు గవి నో ళ్ల శ్రీనివాస్ సన్మానం చేసి ఆయన మాట్లాడుతూ రమేష్ లాంటి యువకులు గ్రామంలో చాలామంది ఉన్నారు అందరూ ప్రయత్నం చేయాలని అలాంటి వారికి తప్పకుండా ప్రోత్సాహం అందిస్తానని అన్నారు, అలాగే జిల్లాలో వివిధ మండలాల్లో చాలామంది యువకులు ఆర్మీకు సెలక్షన్ కావడం మన జిల్లాకు కూడా ఎంతో గర్వకారణం అని అలాంటి వారికి తప్పకుండా ప్రోత్సాహకరం అందిస్తానని ఆయన అన్నారు

# కేజీబీవీ విద్యార్థి గిరిజ కు రాష్ట్ర స్థాయి ర్యాంకు

**– బీపీఈడీలో 353వ ర్యాంకు సాధించిన గిరిజకు డీఈఓ అభినందనలు**



మహబూబ్‌నగర్, జూన్ 6 ( ప్రజా జ్యోతి బ్యూరో ) నవాబుపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో చదువుకున్న విద్యార్థిని కుమారి కె. గిరిజ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచింది. బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (బీపీఈడీ) ప్రవేశ పరీక్షలో 353వ రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించి జిల్లా విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. కె. గిరిజ, కె. అంజయ్య కుమార్తె. ఆమె ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నవాబుపేట కేజీబీవీలో విద్యాభ్యాసం పూర్తి చేసింది. అనంతరం మహబూబ్‌నగర్‌లోని ఎం.వి.ఎస్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసింది.
నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజ కష్టపడి చదివి మంచి ర్యాంకు సాధించడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయ కుమారి ప్రశంసించారు. జీవితంలో ఉన్నత ఉద్యోగాన్ని సాధించి స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నవాబుపేట కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్‌తో పాటు పాఠశాల బృందానికి డీఈఓ అభినందనలు తెలిపారు.

# టెంట్ హౌస్‌లను టార్గెట్ చేసిన మోసగాడు అరెస్ట్

**- అద్దెకు తీసుకున్న సామాన్లు అమ్మేయాలనే ప్లాన్..**
**- రూ.2.95 లక్షల వస్తువుల స్వాధీనం**



మహబూబ్‌నగర్, జూన్ 6 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఫంక్షన్ పేరుతో టెంట్ హౌస్‌ల నుంచి వంట సామాన్లు అద్దెకు తీసుకొని తిరిగి ఇవ్వకుండా దాచిపెట్టిన వ్యక్తిని మహబూబ్‌నగర్ 2 టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.2.95 లక్షల విలువైన సామాన్లను స్వాధీనం చేసుకున్నారు. 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నం 149/2026 కేసులో పోలీసులు శనివారం నిందితుడు ఎండీ బాసిత్ అలీ (38)ని అదుపులోకి తీసుకున్నారు. ఇతడు మహబూబ్‌నగర్‌లోని మసూద్‌నగర్ ప్రాంతానికి చెందినవాడిగా పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం ఎండీ బాసిత్ అలీ క్యాటరింగ్ పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. అయితే సులభంగా డబ్బులు సంపాదించాలని భావించి టెంట్ హౌస్‌లను టార్గెట్ చేశాడు. ఫంక్షన్ ఉందని చెప్పి వివిధ టెంట్ హౌస్‌ల నుంచి బొగనాలు, లగాన్లు, హాండీలు అద్దెకు తీసుకొని వాటిని తిరిగి ఇవ్వకుండా ఇంట్లో దాచిపెట్టేవాడు. ఏప్రిల్ 15న తెలంగాణ చౌరస్తాలోని శ్రీ విష్ణు టెంట్ హౌస్ నుంచి మూడు బొగనాలు, ఒక లగాన్ తీసుకున్నాడు. ఇదే తరహాలో మార్చి నెలలో షా టెంట్ హౌస్, ఏ.ఆర్ టెంట్ హౌస్, దొడ్డలోని పల్లి గ్రామంలోని ఖాజా సప్లయ్ కంపెనీ వద్ద కూడా సామాన్లు తీసుకొని మోసం చేసినట్లు విచారణలో వెల్లడైంది.నిందితుడిపై ఇప్పటికే 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో మూడు కేసులు, 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో మరో రెండు మోసం కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు తెలిపారు. గతంలో కూడా జైలుకు వెళ్లి వచ్చినట్లు విచారణలో ఒప్పుకున్నాడన్నారు. పోలీసులు నిందితుడి ఇంటిపై దాడి చేసి 20 బొగనాలు, 4 లగాన్లు, ఒక హాండీ స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువుల మొత్తం విలువ రూ.2,95,000గా అంచనా వేశారు.

ప్రజలు విలువైన వస్తువులను అద్దెకు ఇచ్చే సమయంలో ఆధార్, ఇతర గుర్తింపు కార్డులు తప్పనిసరిగా తీసుకోవాలని, పూర్తి వివరాలు ధృవీకరించుకోవాలని 2 టౌన్ ఇన్‌స్పెక్టర్ సూచించారు

# కంచే చేను మేస్తుందా?..

**వనపర్తిలో గుట్టలు, చెరువులను మింగేస్తున్న మట్టి మాఫియా”**
**- సేవ్ వనపర్తి కాదు.. ‘షేవ్ వనపర్తి’గా మారుతోంది!**
**- మట్టి దోపిడీకి అడ్డుకట్ట ఎప్పుడు..?**
**- గుట్టలు, చెరువులు గల్లంతు.. చర్యలు మాత్రం శూన్యం**
**- ఫిర్యాదులు చేసినా స్పందన కరువు.. ఆరోపించిన అఖిలపక్ష ఐక్యవేదిక**



**వనపర్తి, జూన్ 6 (ప్రజాజ్యోతి):**
వనపర్తి జిల్లాలో అక్రమ మట్టి, ఇసుక తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని, వాటిని అరికట్టాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులే మౌనంగా ఉండడం పలు అనుమానాలకు తావిస్తున్నదని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు ఆరోపించారు. శనివారం అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని మబ్బు గుట్ట తదితర ప్రాంతాల్లో అఖిల పక్ష నాయకులు పర్యటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలోని పలు ప్రాంతాల్లో గుట్టలు, చెరువులు, ప్రభుత్వ భూములను లక్ష్యంగా చేసుకుని మట్టి మాఫియా కోట్ల రూపాయల విలువైన మట్టిని తరలిస్తోందని పేర్కొన్నారు. ప్రజావాణి, సీఎం ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినప్పటికీ ఒక్క ట్రాక్టర్‌ను కూడా నిలువరించలేని పరిస్థితి నెలకొనడం విచారకరమన్నారు. ఇప్పటివరకు సుమారు రూ.2 కోట్ల విలువైన మట్టి అక్రమంగా తరలించబడిందని, దీనికి సంబంధించి ప్రభుత్వానికి ఎంత మేర రాయల్టీ ఆదాయం వచ్చిందో అధికారులు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోకపోతే సంబంధిత అధికారులనే బాధ్యులను చేయాలని కోరారు. అటవీ ప్రాంతాల్లోని గుట్టల నుంచి రాయల్టీ చెల్లించినా మట్టి తీయరాదన్న సుప్రీంకోర్టు ఆదేశాలను కొందరు అధికారులు, నాయకులు నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల ఫిర్యాదులు పట్టించుకోకపోవడం వెనుక అధికార-రాజకీయ అండదండలు ఉన్నాయనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. అక్రమ తవ్వకాలను ప్రశ్నించే వారిపై ఎదురు దాడులు, బెదిరింపులు జరుగుతున్నాయని, కొందరు పంచాయతీ పెద్దలు కూడా ఒత్తిళ్లు తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతిని కాపాడకపోతే ప్రజల భవిష్యత్తు ఎలా సురక్షితంగా ఉంటుందని ప్రశ్నించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటి ఫోటోలు దిగడం కంటే ప్రకృతి విధ్వంసాన్ని అరికట్టే చర్యలు తీసుకోవడం ముఖ్యమని తెలిపారు. సేవ్ వనపర్తి కాదు.. షేవ్ వనపర్తిగా మారుతోందనీ, అక్రమ తవ్వకాల కారణంగా జిల్లాలో సహజ వనరులు వేగంగా నాశనమవుతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోతే వనపర్తి పర్యావరణ పరంగా తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని అఖిలపక్ష ఐక్యవేదిక హెచ్చరించారు. వెంటనే చెరువులు, గుట్టల నుంచి మట్టి తరలింపును నిలిపివేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు కొత్తగొల్ల శంకర్, బీఎస్పీ నాయకుడు మైబూస్, లోక్‌సత్తా నాయకుడు రాజ్‌కుమార్, బీజేపీ నాయకులు రవి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కడుపునొప్పితో వచ్చిన యువతిని మృతదేహంతో పంపిన వైద్యులు

**-ఠాగూర్ సినిమాలో జరిగిన ట్రీట్మెంట్ గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగింది**
**-ఇదంతా జరడానికి డాక్టర్ల నిర్లక్ష్యం సరైన డాక్టర్లు వైద్యం చేయకనే యువతి మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 06:**
జోగులమ్మ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం ఎర్రవల్లి కేంద్రానికి చెందిన ఉప్పరి గోపాల్ కూతురు ఉప్పరి హిందు 17 సం”కడుపునొప్పి అని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి 05-06-2026 అందజా రాత్రి 10:00 గంటలకు.కడుపునొప్పి భాధతో ప్రభుత్వ ధవాఖానకు రావడం జరిగింది రాత్రంతా నామ మాత్రపు చికిత్స అందించి,శనివారం మధ్యాహ్నం 2:00 కడుపునొప్పి ఆపరేషన్ కీ తీసుకెళ్లి గంట తర్వాత ఆపరేషన్ సక్సెస్ అని కుటుంబ సభ్యులకు ఠాగూర్ సినిమాలో స్టైల్ లో గద్వాల వైద్యులు యువతకు వైద్యం చేసినట్టు చెప్పిన వైద్యులు.కానీ పేసెంట్ ను మాత్రం కుటుంబ సభ్యులకు చూయించని వైద్యులు తల్లిదండ్రులు అమ్మాయిని చూస్తాము అంటే వద్దు ఇప్పుడే కదా ఆపరేషన్ అయినది అమ్మాయికి బీపీ ఎక్కువ అవుతుంది మల్లి మీరు పోతే కంగారుగా ఉంటుందని కల్లబొల్లి మాటలు పెరుగుతుంది అని అబద్ధాలు చెబుతూ సాయంత్రం 6:00 కు అమ్మాయి చనిపోయిందనీ సావు కబురు సల్లగ చెప్పి, వారికీ నచ్చజేప్పి రాత్రి 8:00 తర్వాత స్వగ్రామం ఎర్రవల్లికీ అంబులెన్సు ద్వారా పంపడం జరిగింది.విషయం తెలుసుకున్న గ్రామస్తులు అడుగుదామని ప్రభుత్వ హాస్పిటల్ కీ రావడం జరిగింది.అక్కడ కొంతవరకు హాస్పటల్ ముందు బేటాయించి ధర్నా చేయడం జరిగింది. చనిపోయిన యువతి కుటుంబానికి న్యాయం చేసేదాకా వెళ్ళాము అని ధర్నా చేయడం జరిగింది.

# గ్రామసభల తోనే... గ్రామాల అభివృద్ధి..!

**- 99 రోజుల ప్రణాళికలో భాగంగా పలు అంశాలను చర్చించడం జరిగింది**
**- చందాపూర్ సర్పంచ్ తిప్పర్తి పవన్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ జూన్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి, 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామసభలు నిర్వహించడం అభినందనీయమని చందాపూర్ సర్పంచ్ తిప్పర్తి పవన్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం గ్రామసభకు సర్పంచ్ అధ్యక్షత వహించగా, డిప్తి సర్పంచ్ తుమ్మల గణేష్, వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్, అచ్చంపేట ఎస్సై సద్దాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ వార్డ్ సభ్యులు గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ అభివృద్ధి కొరకై, సంక్షేమ ఫలాలు గ్రామ మౌలిక వసతులపై చర్చించడం జరిగిందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామసభలు నిర్వహించడం ద్వారా గ్రామాలు సంక్షేమం అభివృద్ధిలో వెళ్తాయని సర్పంచ్ తిప్పర్తి పవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. అదే మాదిరిగా గ్రామ అభివృద్ధికై వాడు సభ్యులతో కలిసి, అభివృద్ధి చెందే విధంగా తమ ప్రయత్నాలు కొనసాగిస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా, గ్రామ అభివృద్ధి కొరకు సూచనలు చేయాలని ప్రజా ప్రణాళికలో భాగంగా సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్, ఎలక్ట్రికల్ లైన్మెన్, స్పెషల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు

